“మీలో ఎవరైనా ఒక తాడు తీసుకుని, (అడవి నుండి) కట్టెలు కొట్టి, దానిని తన వీపుపై మోసుకు వెళ్ళి అమ్మడం మంచిది, దాని ద్వారా అల్లాహ్ అతని ముఖాన్ని కష్టాల నుండి కాపాడుతాడు, గౌరవాన్ని కాపాడుతాడు. ఇది ఎవరినైనా యాచించడం కన్నా మంచిది, అతడు మీకు ఇవ్వవచ్చు లేదా ఇవ్వకపోవచ్చు

అజ్’జుబైర్ ఇబ్న్ అల్ అవ్వామ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “ప్రవక్త సల్లల్లాహు
అలైహి వసల్లం ఇలా పలికినారు: “మీలో ఎవరైనా ఒక తాడు తీసుకుని, (అడవి నుండి) కట్టెలు కొట్టి, దానిని తన వీపుపై మోసుకు వెళ్ళి అమ్మడం మంచిది, దాని ద్వారా అల్లాహ్ అతని ముఖాన్ని కష్టాల నుండి కాపాడుతాడు, గౌరవాన్ని కాపాడుతాడు. ఇది ఎవరినైనా యాచించడం కన్నా మంచిది, అతడు మీకు ఇవ్వవచ్చు లేదా ఇవ్వకపోవచ్చు. [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ నమోదు చేసినారు:]

ఏదైనా పని చేసి కష్టపడి సంపాదించే వ్యక్తి; ఉదాహరణకు తాడు తీసుకుని, అడివికి వెళ్ళి కట్టెలను కొట్టి, వీపుపై తీసుకువచ్చి వాటిని అమ్మి, ఆ సంపాదన నుండి తాను తింటూ, అందులో నుండి దానధర్మాలు చేస్తూ, ప్రజల నుండి స్వతంత్రంగా జీవించడం, ఆ విధంగా ప్రజలను యాచించడం వలన కలిగే అవమానం నుండి తనను తాను రక్షించుకోవడం అనేది ఎంతో గౌరవప్రదమైనది. ప్రజలను యాచించడం కంటే మంచిది. వారు ఇవ్వవచ్చు లేదా తిరస్కరించవచ్చు, అది అవమానకరం. విశ్వాసి ఎప్పుడూ గౌరవప్రదుడు, అవమానించబడడు.

http://www.sunnah.global/hadeeth/te/show/3785